ప్రజాశక్తి
బుధవారం 18 డిసెంబర్ 2024 5 అనంతపురం





కార్పొరేషన్ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న సిపిఎం నాయకులు

# బిజెపి పాలనలో విద్యారంగం నిర్వీర్యం

◆ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ప్రసన్న

◆గుత్తిలో ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలు ప్రారంభం



ప్రతినిధుల సభలో ప్రసంగిస్తున్న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ప్రసన్న

**ప్రజాశక్తి-గుత్తి**

బిజెపి అధికారంలోకి వచ్చాక నూతన జాతీయ విద్యా విధానం పేరుతో దేశంలో విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తోందని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్న విమర్శించారు. భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) 32వ అనంతపరం జిల్లా మహాసభలు గుత్తి పట్టణ శివారులోని మాసినేని ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రారంభమయ్యాయి. మొదటి రోజు ప్రతినిధుల సభను నిర్వహించారు. ముందుగా ఎస్ఎఫ్ఐ జెండాను నాయకులు ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ప్రసన్న మాట్లాడుతూ దేశానికి సేవ చేసిన నేతల చరిత్రలను పాఠ్యాంశాల నుంచి తొలగించి దేశానికి ద్రోహం చేసిన నేతల గురించి పాఠ్యాంశాల్లో చేర్చేలా బిజెపి నాయకులు వ్యవహరిస్తున్న తీరు అత్యంత దుర్మార్గం అన్నారు. గత 10 ఏళ్లలో దేశంలో విద్యారంగాన్ని సర్వనాశనం చేసిన ఘనత బిజెపికి దక్కుతుందన్నారు. విశాఖలో ఉక్కు పరిశ్రమ కోసం 32 మంది విద్యార్థులు ప్రాణ త్యాగం చేశారని గుర్తు చేశారు. ప్రస్తుతం ఉక్కు పరిశ్రమని నష్టాల సాకుతో విక్రయించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుండడం సిగ్గుచేటన్నారు. విద్యతోపాటు, వ్యవసాయం, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటీకరణ చేసేందుకు బిజెపి ప్రయత్నాలు కొనసాగిస్తుందన్నారు. ప్రధాని మోడీ దేశ సంపదను అంబానీ, ఆదానీలకు అప్పగిస్తూ ప్రజల నడ్డివిరుస్తున్నారని దుయ్యబట్టారు. రాష్ట్రంలో సైతం కూటమి ప్రభుత్వం విద్యారంగాన్ని బలహీన పరిచే చర్యలు అమలు చేస్తుండడం సిగ్గుచేటన్నారు. విద్యా, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఐక్యంగా పోరాటాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి, ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు ఎస్.నాగేంద్ర కుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓతూరు పరమేష్, అధ్యక్షుడు సిద్ధు, రాష్ట్ర కమిటీ సభ్యుడు సి.రమేష్, కార్యాలయ బేరర్లు గిరి,శివ, వెంకీ, సూర్య, స్థానిక నాయకులు ధన, బాలు, నవీన్ యాదవ్, బీమాతో పాటు జిల్లా ప్రతినిధులు పాల్గొన్నారు.

# నగర సమస్యలను పరిష్కరించండి

## కౌన్సిల్ సమావేశం వద్ద సిపిఎం ధర్నా

**ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్**

అనంతపురం నగరంలో దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న ప్రజా సమస్యలపై పాలకవర్గం సభ్యులు, అధికారులు చర్చ జరిపి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సిపిఎం నగర కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ ఆవరణలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి వి.రామిరెడ్డి మాట్లాడుతూ నగరంలో రోడ్లపై ఏర్పడిన గుంతలను పూడ్చాలని, మున్సిపల్ స్థలాలు అన్యాక్రాంతం కాకుండా కాపాడి, వాటిలో పార్కులను ఏర్పాటు చేయాలని కోరారు. ఆర్టీసీ బస్టాండ్ దగ్గర ఉన్న సెంట్రల్ పార్క్ స్థలాన్ని కొలతలు వేసి రెండు నెలలు అవుతున్నా, కబ్జాదారుల నుంచి స్థలాన్ని స్వాధీనం చేసుకోవడంలో మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం కొనసాగుతోందన్నారు. మరువంక, నడిమి వంక, ప్రహరీలు ఏర్పాటు చేయాలని కోరారు. క్లాప్ ఆటోలను పునరుద్ధరించాలన్నారు. నగర జనాభాకు అనుగుణంగా మున్సిపల్ కార్మికుల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలన్నింటినీపై కార్పొరేటర్లు కౌన్సిల్ సమావేశంలో చర్చించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం కౌన్సిల్ హాల్ నుంచి మేయర్ వసీం, డిప్యూటీ మేయర్ వాసంతిలు సిపిఎం నాయకుల వద్దకొచ్చి వినతిపత్రం స్వీకరించారు. సమస్యల పరిష్కారానికి అన్ని విధాలా చర్యలు తీసుకుంటామని మేయర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్, వలి, వెంకట నారాయణ, ముత్తుజా, ప్రకాష్, మసూద్, ఇర్ఫాన్, నగర కమిటీ సభ్యులు ఓబులేసు, వెంకటేష్, బుల్లె రాజు, ఎన్టీఆర్ శీనా, ప్రసాద్, లతీఫ్, గపూర్, నాయకులు నూరుల్లా, రామంజి, ఇస్మాయిల్, నల్లప్ప పాల్గొన్నారు.

# వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలి

## పార్లమెంటులో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ



**ప్రజాశక్తి-అనంతపురం**

ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరంగా వెనకబడిన వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు చర్యలు తీసుకోవాలని అనంతపురం ఎంపి అంబికా లక్ష్మీనారాయణ కోరారు. మంగళవారం నిర్వహించిన పార్లమెంటు సమావేశంలో ఎంపి మాట్లాడుతూ వాల్మీకులు, బోయ కులస్తులను ఎస్టీ జాబితాలో చేరుస్తూ అప్పటి సిఎం చంద్రబాబు 2017లోనే అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపారని గుర్తు చేశారు. ఆ బిల్లు ఇక్కడ పెండింగ్‌లో ఉందన్నారు. కావున వెంటనే వాల్మీకి, బోయల ఇబ్బందులు, సమస్యలను దృష్టిలో ఉంచుకుని 1961 సెన్సస్ ప్రకారం డిప్యూటీ రిజిస్టర్ జనరల్ ఎస్టీలో చేర్చాలని కోరారు. అదేవిధంగా రాష్ట్రంలోని వడ్డెర్లను కూడా ఎస్టీలుగా గుర్తించాలని కోరారు.

# చిమ్మచీకట్లో ఎన్‌టిఆర్ కాలనీ..!

## కనీస మౌలిక వసతులు కరువు

## తాగునీటికీ తప్పని తిప్పలు

## ఆందోళనలో ప్రజలు

**ప్రజాశక్తి-బొమ్మనహాల్**

మండల కేంద్రం సమీపంలోని ఎన్‌టిఆర్ కాలనీ చిమ్మచీకట్లో ఉంటోంది. సాయంత్రం 6 గంటలు అయిందంటే చాలు ప్రజలు ఇళ్లల్లో నుంచి బయటకు రావాలంటే జంకుతున్నారు. ఎందుకంటే చీకటికి ఏ పురుగు ఎలా వస్తుందో తెలియక బయట తిరగాలంటే గుండెలు చేతిలో పెట్టుకుని బతకాల్సి వస్తోందని స్థానికులు వాపోతున్నారు. ఎన్‌టిఆర్ కాలనీలో సుమారు 80 గృహాలు ఉన్నాయి. మరో 60 గృహాలకు పునాదులు వేసుకున్నారు. అయితే కాలనీలో మౌలిక వసతులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో కాలనీ చీకట్లో ఉంటోంది. విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో తాగునీటిని కూడా సుదూర ప్రాంతాల నుంచి తెచ్చుకోవాల్సిన పరిస్థితి దాపురించిందని స్థానికులు వాపోతున్నారు. సాయంత్రం 6 గంటలకే చీకటి పడుతుండటంతో గృహాలకు తలుపులు వేసుకోవాల్సి వస్తోంది. ఎందుకంటే కాలనీకి చుట్టూ కంపచెట్లు ఉండటంతో ఎప్పుడు ఏ పురుగు, ఏ పాము ఎలా వస్తుందో తెలియని పరిస్థితి అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాలనీకి విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేయడంతోపాటు మౌలిక వసతులు కల్పించాలని ఎన్‌టిఆర్ కాలనీవాసులు కోరుతున్నారు.



కర్రల సాయంతో ఏర్పాటు చేసుకున్న విద్యుత్ వైర్లు

# కార్మికుల సమస్యలపై ఉద్యమాలు

## సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్రకుమార్



మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్రకుమార్

**ప్రజాశక్తి-గుంతకల్లు**

కార్మికుల సమస్యల పరిష్కారానికి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయాలని సిఐటియూ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్రకుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని హంపిరెడ్డి భవనంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కుటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు కార్మికులకు అనేక హామీలు ఇచ్చిందన్నారు. అయితే అధికారంలోకి వచ్చాక విస్మరించిందన్నారు. ప్రధానంగా మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని, కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని, రిటైర్‌మెంట్ బెనిఫిట్ కల్పించాలని, అంగన్వాడీ, ఆశా కార్మికులకు కనీస వేతనాలు ఇచ్చి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. అలాగే అసంఘటిత రంగంలోని కార్మికులకు ఆటో హమాలీ, భవనిర్మాణ కార్మికులకు సమగ్ర చట్టాన్ని అమలు చేయాలన్నారు. భవనిర్మాణ కార్మికులకు ఉచిత ఇసుక అందించాలన్నారు. ఆయా సమస్యల పరిష్కారానికి రాబోయే రోజుల్లో పెద్దఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం పట్టణ ప్రధాన కార్యదర్శిగా సాకే నాగరాజు, అధ్యక్షులుగా జగదీష్‌ను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో మున్సిపాలిటీ యూనియన్ నాయకులు నరసయ్య, కసాపురం రమేష్, బాషా, అంగన్వాడీ యూనియన్ నాయకులు రేష్మ, గంగ, ఆటో యూనియన్ నాయకులు హరి, లోకా, పెయింటర్ జాకీర్, తదితరులు పాల్గొన్నారు.

# పశువుల షెడ్ల నిర్మాణాలను పూర్తి చేయాలి

## డ్వామా పీడీ సలీంబాషా

**ప్రజాశక్తి-యల్లనూరు**

మండలంలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పశువుల షెడ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ సలీంబాషా సూచించారు. మంగళవారం మండల పరిధిలోని 85 నిట్టూరు గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పశువుల షెడ్ల నిర్మాణాలు, పండ్ల మొక్కలను పీడీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉపాధి సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాతి పండుగలోపు అన్ని పంచాయతీల్లో పశువుల షెడ్ల నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. అలాగే కూలీలకు వంద రోజుల పని కల్పించాలన్నారు. పనుల కల్పనలో ఎస్సీ, ఎస్టీ సామాజికవర్గ కూలీలకు ఉండేలా ఉండాలన్నారు. ప్రతి పని వద్ద నేమ్ బోర్డు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఒ షబ్బీర్, నరేంద్ర, ఇసి ఓబులు, టెక్నికల్ అసిస్టెంట్లు శంకర్, ప్రతాప్, జయరామ్, ఆదిల్ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.




పశువుల షెడ్లను తనిఖీ చేస్తున్న డ్వామా పీడీ సలీంబాషా

# ఎఆర్ పోలీసులకు ఫైరింగ్ ప్రాక్టీస్

**ప్రజాశక్తి-అనంతపురం క్రైం**

ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు ఏ.ఆర్ పోలీసులకు మంగళవారం ఫైరింగ్ ప్రాక్టీస్ చేయించారు. ఎఆర్ అదనపు ఎస్పీ ఇలియాజ్ బాషా పర్యవేక్షణ, ఎఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో అనంతపురం మండలం మన్నీల రేంజ్‌లో వివిధ రకాల తుపాకులతో పోలీసులతో ఫైరింగ్ ప్రాక్టీస్ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రెడ్డెప్పరెడ్డి, ఆర్ఎస్ఐలు జాఫర్, రమేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



గన్ ఫైరింగ్ చేస్తున్న ఎఆర్ పోలీసులు

# ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద నిఘా ఉంచాలి

**ప్రజాశక్తి-శింగనమల**

మండల వ్యాప్తంగా బోరుబావుల కింద ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసుకున్న రైతులు నిఘా ఉంచాలని ట్రాన్స్‌కో ఎఇ విజయ్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం రాత్రి మండలంలోని పెద్ద మట్లగొంది గ్రామంలో గుర్తు తెలియని దుండగులు ఓ రైతు ట్రాన్స్‌ఫార్మర్‌ను పగులగొట్టి అందులోని కాపర్‌వైరును దోచుకోళ్లారన్నారు. కావున మండలంలోని రైతులు వ్యవసాయ తోటల వద్ద నిఘా ఉంచాలన్నారు. ఎవరైనా అనుమానాస్పందంగా తిరుగుతూ కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

# కుంభమేళాకు ప్రత్యేక రైలు

**ప్రజాశక్తి-రాయదుర్గం**

కుంభమేళా యాత్రికుల సౌకర్యార్థం నైరుతి రైల్వే రాయదుర్గం మీదుగా ప్రత్యేక రైలును నడపనున్నట్లు నైరుతి రైల్వే హుబ్లీ డివిజన్ ముఖ్య సమాచార అధికారి మంజునాథ్ కనమడి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా జనవరి 15, ఫిబ్రవరి 18, మార్చి 1వతేదీన మైసూర్ నుంచి రాయదుర్గం మీదుగా ధనాపూర్ వరకూ 06207వ నెంబర్ రైలు వెళ్లనున్నట్లు తెలిపారు. ఈ రైలు మైసూర్ నుంచి బయలుదేరి బెంగళూరు, తుమకూరు, చిత్రదుర్గ, రాయదుర్గం, బళ్లారి, హుబ్బల్లి, విజయపుర, సోలాపూర్, జబల్పూర్, ప్రయాగ్రాజ్, ఆరా మీదుగా దానాపూర్ వెళ్తుందన్నారు. తిరిగి 06208వ నెంబర్ రైలు జనవరి 22, ఫిబ్రవరి 19, మార్చి 3వతేదీల్లో దానాపూర్ నుంచి బయలుదేరి పై తెలిపిన మార్గంలోని మైసూర్‌కు వస్తుందన్నారు. కుంభమేళాకు వెళ్లాలనుకునే యాత్రికులు ప్రత్యేక రైలు సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# పెన్షనర్లకు అండగా నిలుస్తాం

## ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

**ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్**

రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్‌లకు అండగా నిలుస్తూ, వారికి ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ నేరవేర్చేందుకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పెన్షనర్‌ల సంఘం ఆధ్వర్యంలో అనంతపురం నగరంలోని లలితకళా పరిషత్‌లో అఖిల భారత పెన్షనర్ల దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. పెన్సనర్‌ల సంఘం జిల్లా అధ్యక్షులు బి.పెద్దన్నగౌడ్ అధ్యక్షతన జిల్లా ప్రధాన కార్యదర్శి శీలా జయరామప్ప, ఆర్గనైజింగ్ కార్యదర్శి డి.ప్రభాకర్, కోశాధికారి రామకృష్ణ నిర్వాహకులుగా వ్యవహరించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ట్రెజరీ అనంతపురం సరళ విజయకుమారి, ఆంధ్ర పెన్షనర్స్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పొలంకి సుబ్బరాయన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిఎస్ఎన్.మూర్తి, సతీష్, ప్రముఖ కంటి వైద్య నిపుణులు డాక్టర్ అక్బర్, ఏపీ ఎన్జీవో సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చంద్రశేఖర్‌రెడ్డి, చంద్రమోహన్, నగర అధ్యక్షులు మనోహర్‌రెడ్డి, ఎల్‌కెపి కార్యదర్శి పద్మజలు అతిథులుగా హాజరయ్యారు. ముందుగా పెన్షనర్ల పితామహుడు నకారా చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం పెన్షనర్లకు సకాలంలో పెన్షన్ ఇవ్వని దుస్థితిని చూశామన్నారు. టిడిపి కూటమి ప్రభుత్వం పెన్షనర్‌లకు సకాలంలో పెన్షన్ అందిస్తోందన్నారు. సమస్యలు ఇంకా ఏవైనా ఉంటే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఉపాధ్యాయులు, పెన్షనర్లకు ఇన్సూరెన్స్ తీసుకువచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. పెన్షనర్‌ల సంఘం జిల్లా అధ్యక్షులు బి.పెద్దన్నగౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి శీలా జయరామప్ప మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ఎప్పటికప్పుడు అరియర్స్ చెల్లించాలన్నారు. అనంతరం 75 ఏళ్లు దాటిన పెన్షనర్లను సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్‌ల సంఘం సబ్ ట్రెజరీ ఆఫీసర్ అనంతయ్య, కలందర్, రమేష్‌కుమార్, డేనియల్ ప్రభాకర్, మహమ్మద్, యు.చంద్రశేఖర్‌రెడ్డి, సి.నారాయణ, కిష్టప్ప, వేణుగోపాల్, పుల్లప్ప, గోవిందరాజులు, నాగరాజేశ్వరి, సావిత్రి, ఆదిలక్ష్మితో పాటు పెన్షనర్లు పాల్గొన్నారు.



అఖిల భారత పెన్షనర్ల దినోత్సవంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దగ్గుపాటి

# కమిషనర్లు మారుతున్నారంతే..!

◆ అపరిష్కృతంగా ప్రజాసమస్యలు

◆ ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా స్పందన కరువు

◆ కౌన్సిల్ సమావేశంలో సభ్యులు ఫైర్

◆ గందరగోళంగా అనంత కౌన్సిల్ మీట్



కౌన్సిల్ సమావేశంలో వాదులాడుకుంటున్న కౌన్సిలర్లు



కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

**ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్**

"అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్‌కు మూడు నెలలకు ఒక కమిషనర్ వస్తున్నారు.. తర్వాత వెళున్నారు. ఒక సమావేశానికి వచ్చిన కమిషనర్ మరుసటి సమావేశానికి ఉండరు. నగరాభివృద్ధిని విస్మరిస్తూ ఎంతకాలం ఇలా పాలన సాగిస్తారు".. అంటూ కార్పొరేటర్లు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ సాధారణ సర్వసభ్య సమావేశం మేయర్ మహమ్మద్ వసీం సలీం అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఎక్స్‌అఫిషియో సభ్యుడిగా అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ సమావేశంలో పాల్గొన్నారు. సభ ప్రారంభం కాగానే నగరంలో కుక్కలకు ఆపరేషన్ల విషయంలో దొంగ లెక్కలు రాసి సొమ్ములు స్వాహ చేశారని అనుమానం వ్యక్తం చేశారు. 49వ డివిజన్ కార్పొరేటర్ మునిశేఖర్ మాట్లాడుతూ 49వ డివిజన్లో పందుల బెడద అధికంగా ఉందన్నారు. అభివృద్ధి పనులకు రెండేళ్ల క్రితం అంచనాలు వేసినా పనులు ఇప్పటికీ ప్రారంభం అవలేదన్నారు. సమస్యలు పరిష్కారం కానప్పుడు కౌన్సిల్ సమావేశం నిర్వహించడంలో అర్థమే లేదన్నారు. ఇతర సభ్యులు ప్రశ్నలు లేవనెత్తుతున్న సమయంలో కార్పొరేటర్ అనిల్ కుమార్ రెడ్డి పదేపదే అడ్డు తగలటం చూసి ఎమ్మెల్యే దగ్గుబాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. సభ్యులు వారి డివిజన్లో సమస్యలు ప్రస్తావించే సమయంలో అదేపనిగా అడ్డుకోవడం సరికాదని హితవు పలికారు. కమిషనర్ రామలింగేశ్వర మాట్లాడుతూ కార్పొరేషన్‌లో ఎలక్ట్రిక్ వాహనాలు పనిచేయనందున అద్దె వాహనాలు వినియోగిస్తున్నామని తెలిపారు. అద్దె వాహనానికి రూ.35వేలు బాడుగ ఇస్తున్నామని తెలిపారు. దీనిపై ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ స్పందిస్తూ ఎలక్ట్రిక్ వాహనాలు పనిచేయలేదని చెబుతూ వాటి డ్రైవర్లకు జీతాలు పెంచాలని అజెండాలో ఎందుకు పెట్టారని ప్రశ్నించారు. ఎలక్ట్రిక్ వాహనాలు పనిచేయలేదనే నేపంతో కావాలనే అద్దె వాహనాలు వాడుతున్నారని ఒక పత్రికలో వార్త వచ్చినట్లు ఎమ్మెల్యే సమావేశం దృష్టికి తెచ్చారు. మున్సిపల్ కార్పొరేషన్ లో 20 కోట్ల రూపాయల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని ఈ అంశాన్ని పురపాలక శాఖ మంత్రి దష్టికి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే తెలిపారు. కార్పొరేటర్ సైకిల్లా మాట్లాడుతూ గడచిన మూడు నెలల కాలంలో కోటి రూపాయల కంటింజెంట్ పనులు జరిగాయని, కేవలం ఇద్దరు కాంట్రాక్టర్లకే సి బిల్లులు ఇచ్చారన్నారు. ఇష్టానుసారంగా చెక్కులు రాసి జారీ చేశారన్నారు. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ కార్పొరేషన్ నిధులు పక్కదారి పట్టించిన వారిని వదిలేది లేదన్నారు.

**గందరగోళంగా సమావేశం**

సమావేశం ప్రారంభం నుంచి ముగింపు వరకూ సభ్యుల వాదనల నడుమ గందరగోళంగానే సాగింది. సభ్యులు అడిగిన ప్రశ్నలకు అధ్యక్షుడు, అధికారులు కనీసం సమాధానం ఇచ్చేందుకు కూడా అవకాశం ఇవ్వలేదు. దీనికి తోడు సభలో బయట వ్యక్తులు కౌన్సిల్ హాల్లోకి వచ్చి కూర్చోవడంతో చాలామంది కార్పొరేటర్లు సీట్లు లేక నిలబడాల్సి వచ్చింది. సభ్యులు ఎవరు ఏమి మాట్లాడుతున్నారో కూడా అర్థం కాని గందరగోళ పరిస్థితి కన్పించింది.

**కో ఆప్షన్ పదవికి రాజీనామా చేస్తా : లక్ష్మీరెడ్డి**

ప్రజా సమస్యలపై మాట్లాడుతున్న తనను మాట్లాడనీయకుండా అడ్డుకున్న సహచర సభ్యులు రాజ్యాంగపరంగా తనకు కల్పించిన హక్కులకు భంగం కలిగించే లాగా వ్యవహరించారని కో ఆప్షన్ సభ్యులు లక్ష్మీరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కౌన్సిల్ సమావేశంలో ఆయన నగరంలో పారిశుధ్య పరిస్థితులు అధ్వానంగా ఉన్నాయని, మేయర్, డిప్యూటీ మేయర్‌లు వార్డుల్లో పర్యటిస్తే వాస్తవ పరిస్థితులు తెలుస్తాయన్నారు. దీనిపై డిప్యూటీ మేయర్ విజయభాస్కర్ రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. తాను వార్డుల్లో పర్యటించి పారిశుధ్య పనులు చూస్తున్నానని, దీనిపై ఎవరికైనా దృష్టిలోపాలు ఉంటే చూపించుకోవాలని కోఆప్షన్ సభ్యుడిని ఉద్దేశించి మాట్లాడారు. దీనిపై లక్ష్మీరెడ్డి స్పందిస్తూ మీరు బాగా పని చేస్తున్నారనే తాను పొగుడుతున్నానని విజయభాస్కర్‌రెడ్డికి సర్ది చెప్పే ప్రయత్నం చేశారు. తాను మాట్లాడుతున్నప్పుడు అడ్డుకోవటం ఏమిటని లక్ష్మీరెడ్డి వ్యాఖ్యానించటంతో వారి నడుమ వాదనలకు దారితీసింది. ఈ సమయంలో విజయభాస్కర్ రెడ్డి తన సీటు నుంచి లేచి లక్ష్మీరెడ్డి సీటు వద్దకు వెళ్లాడు. ఈ గందరగోళం నడుమ మరో కార్పొరేటర్ టివి.చంద్రమోహన్ రెడ్డి ఆగ్రహంగా మాట్లాడటానికి ప్రయత్నించగా లక్ష్మీరెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. సభలో ప్రజా సమస్యలు మాట్లాడే కోఆప్షన్ సభ్యుని హక్కును కాలరాచేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపిస్తూ లక్ష్మీరెడ్డి సభ నుంచి వాకౌట్ చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ తాను తన పదవికి రాజీనామాకు సిద్ధంగా ఉన్నానని, తనను సభలో అడ్డుకున్న వారు దమ్ముంటే రాజీనామా చేసి ఎన్నికలలో పోటీ చేసి వార్డులో గెలవాలని సవాల్ విసిరారు. పోలీసులను సమావేశంలోకి తీసుకురావడం ఏమిటని ప్రశ్నించారు.

## యుటిఎఫ్ స్వర్ణోత్సవ మహాసభల పోస్టర్లు విడుదల

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

నగరంలోని డిఇఒ కార్యాలయంలో యుటిఎఫ్ స్వర్ణోత్సవ పోస్టర్లను డిఇఒ ప్రసాద్‌బాబు మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా డిఇఒ మాట్లాడుతూ యుటిఎఫ్ ఆవిర్భవించి 50ఏళ్ల పూర్తి చేసుకుని స్వర్ణోత్సవాలు జరుపుకోవడం చాలా సంతోషకరమన్నారు. యుటిఎఫ్ ఉద్యోగ, ఉపాధ్యాయులకు సదుపాయాలు సాధించడంలో, మెరుగైన వేతనాలు, ఫలాలపై పోరాటం చేయడంలో ముందుంటుందన్నారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గోవిందరాజులు, లింగమయ్య, గౌరవాధ్యక్షులు రమణయ్య మాట్లాడుతూ వచ్చే ఏడాది జనవరి 5, 6, 7, 8వ తేదీలో కాకినాడలో యుటిఎఫ్ 17వ రాష్ట్ర స్వర్ణోత్సవ మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సదస్సులను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కోటేశ్వరప్ప, జిల్లా సహాధ్యక్షులు రామప్ప, జిల్లా కార్యదర్శి సుబ్బరాయుడు, ఆడిట్ కమిటీ కన్వీనర్ చంద్రమోహన్, సీనియర్ నాయకులు మహమ్మద్ జిలాన్, నాగేంద్ర, సబ్ కమిటీ కన్వీనర్ చెన్నారెడ్డి, నాయకులు శ్రీనివాసులు, సాదిక్, నాగేంద్ర, ఓబుళపతి, పవన్ కుమార్, గంగాధర్, సురేష్ బాబు, మెడికల్ రెప్స్ నాయకులు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.


స్వర్ణోత్సవ మహాసభల పోస్టర్లను విడుదల చేస్తున్న డిఇఒ, యుటిఎఫ్ నాయకులు

## 'పిఎంఎస్‌జిఎంబివై'ను సద్వినియోగం చేసుకోవాలి

### అదనపు ఎస్‌పి డి.వి.రమణమూర్తి

ప్రజాశక్తి-అనంతపురం క్రైం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రధానమంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి పిలుపునిచ్చారు. ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలతో మంగళవారం స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ఈ పథకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది ఎంతో మంచి పథకం అన్నారు. దీని ద్వారా రాయితీతో మీ ఇంటిపై సోలార్ రూఫ్ టాప్ నిర్మించుకోవాలన్నారు. దీనివల్ల విద్యుత్ బిల్లు తగ్గించుకోవచ్చన్నారు. అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటుచేసిన సోలార్ రూఫ్ టాప్ కౌంటర్లను అదనపు ఎస్పీలు పరిశీలించారు. ఈసందర్భంగా ఆయా కంపెనీల వారు డెమో నిర్వహించి పోలీసు సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ అదనపు ఎస్పీ ఇలియాజ్ బాషా, ఎస్‌ఎస్‌ఎస్‌ డిఎస్పీ ఎన్ సంపత్‌కుమార్, అనంతపురం రూరల్ డీఎస్పీ టి.వెంకటేష్, ఎఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, జిల్లా పోలీసు కార్యాలయం పరిపాలనాధికారి రవిరామ్‌నాయక్, సిఐలు విశ్వనాథ్‌చౌదరి (ట్రాఫిక్), హరినాథ్, ఆర్‌ఐలు రెడ్డెప్పరెడ్డి, మధు, ఇఇ జెవి రమేష్, డిఇ రామకృష్ణ, ఎఓలు శ్రీనివాసులు, చంద్రశేఖర్ జేవి రమేష్, ఎస్పీ సిసి అంజనేయప్రసాద్, డిపిఒ సూపరింటెండెంట్లు ప్రసాద్, సావిత్రమ్మ, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు గొంద్ల హరినాథ్, ఆనంద్ పాల్గొన్నారు.


కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి

## కేంద్ర మంత్రిని కలిసిన అనంత ఎంపి

ప్రజాశక్తి-అనంతపురం రూరల్

కేంద్ర భారీ పరిశ్రమల మంత్రి హెచ్‌డి.కుమారస్వామిని అనంతపురం ఎంపి అంబికా లక్ష్మీనారాయణ మంగళవారం ఢిల్లీలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సహచర పార్లమెంట్ సభ్యులతో కలిసి మంత్రికి బొకే అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లాలో పరిశ్రమల అభివృద్ధి, ఉపాధి అవకాశాల పెంపు వంటి వాటిపై చర్చించారు.


కేంద్రమంత్రితో ఎంపి అంబికా కరచాలనం

## వాహనాల తనిఖీ


వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

ప్రజాశక్తి-పుట్లూరు

మండల కేంద్రంలోని పెట్రోల్ బంకు సమీపంలో సిఐ సత్యబాబు, ఎస్‌ఐ హేమాద్రి ఆధ్వర్యంలో మంగళవారం వాహనాల తనిఖీ చేపట్టారు. ఇందులో భాగంగా అధిక లోడుతో వెళ్తున్న వాహనాలు, డ్రైవింగ్ లైసెన్స్, రికార్డులు లేని వాహనాలకు అపరాధ రుసుం విధించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ తప్పక పాటించాలన్నారు. ఆటో వాళ్లు అధిక లోడుతో వెళ్లకూడదన్నారు. డ్రైవింగ్ లైసెన్స్, రికార్డులు ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత అందరి బాధ్యత : ఎస్పీ

ప్రజాశక్తి-అనంతపురం క్రైం



రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తుంచుకోవాలని ఎస్పీ పి.జగదీష్ మంగళవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. అన్ని రకాల వాహనాల చోదకులు జాగ్రత్తలు తీసుకుని రోడ్డు ప్రమాదాల నియంత్రణకు కృషి చేయాలన్నారు. ఇందులో భాగంగా గడిచిన 24 గంటల్లో హెల్మెట్ సీటు బెల్టు ధరించని వారిపై, ట్రిపుల్ డ్రైవింగ్, ఓవర్ లోడింగ్, డ్రంకెన్ డ్రైవింగ్, ఓవర్‌స్పీడింగ్, తదితర రోడ్డు భద్రతా ఉల్లంఘనదారులపై మోటారు వాహనాల చట్ట ప్రకారంగా 1005 కేసులు నమోదు చేసి, రూ.2,42,845 అపరాధ రుసుం విధించారు. వీటితోపాటు మద్యం తాగి వాహనాలు నడిపిన వాహన చోదకులపై 9 కేసులు నమోదు చేశారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగి, ప్రజా శాంతికి భంగం కలిగించిన వారిపై 50 కేసులు నమోదు చేశామన్నారు. ఆర్టీసీ బస్టాండు, రైల్వేస్టేషన్లు, ఆర్థరాత్రి వేళల్లో అనుమానాస్పదంగా సంచరిస్తున్న అపరిచితులు 88 మందిని తనిఖీలు చేయగా 9 మందిని పోలీసుస్టేషన్లకు తరలించినట్లు తెలిపారు. అంతేకాకుండా నార్కల పోలీసులు ముగ్గురు పేకాటరాయుళ్లను అరెస్టు చేసి రూ.53,700 నగదు స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు.

## శిక్షణ అంటే విహారయాత్ర కాదు..

### అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న

ప్రజాశక్తి-బుక్కరాయసముద్రం

సచివాలయ సిబ్బందికి ఇస్తున్న శిక్షణ అంటే విహారయాత్ర కాదు.. గ్రామ అభివృద్ధిపై సమగ్రంగా తెలుసుకోవాల్సిన కార్యక్రమం అని అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న సూచించారు. మండల సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై మంగళవారం మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో సచివాలయ సిబ్బందికి నిర్వహిస్తున్న శిక్షణను అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా శిక్షణకు హాజరైన ఎంపిడిఒ కార్యాలయం, సచివాలయ సిబ్బందిపై ఆరాతీశారు. తర్వాత రెండు రోజుల శిక్షణకాలంలో సచివాలయ సిబ్బంది తెలుసుకున్న విషయాలపై చర్చించారు. ముఖ్యంగా 'చిన్నపిల్లలకు చాక్లెట్లు ఇచ్చి అసాంఘిక కార్యకలాపాలు చేస్తే ఏం చేస్తావు..' అని ప్రశ్నించగా ఏ ఒక్క మహిళా పోలీసు సమాధానం చెప్పలేకపోయారు. ఈ సందర్భంగా ఎవరి నుంచి సరైన సమాధానం రాకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. శిక్షణా తరగతులకు హాజరయ్యేది విహారయాత్రలకు వచ్చి పోయే విధంగా ఉండకూడదని, ఇక్కడ తెలుసుకున్న విషయాలను గ్రామాల అభివృద్ధికి ఉపయోగించాలన్నారు. ముఖ్యంగా మహిళా పోలీసులు గ్రామాల్లో అప్రమత్తంగా ఉండాలన్నారు. సచివాలయ సిబ్బంది పంచాయతీల అభివృద్ధికి కట్టుబడి పని చేయాలన్నారు. పేదరిక నిర్మూలనపైన అవగాహన కలిగి ఉండి ప్రజలతో మమేకం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ సౌందర్‌రాజ్, ఎపిఎం నారాయణస్వామి, సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న

## ప్రభుత్వాసుపత్రికి కుర్చీలు అందజేత

ప్రజాశక్తి-పామిడి

స్థానిక టిసి ప్రభుత్వ హైస్కూల్‌లో సామాన్య శాస్త్రం, ఎన్‌సిసి మాస్టర్‌గా పని చేస్తున్న రామాంజనేయులు ప్రభుత్వాసుపత్రికి మంగళవారం కుర్చీలను వితరణ చేశారు. ఈ సందర్భంగా వితరణ చేసిన ఉపాధ్యాయులు రామాంజనేయులను సీనియర్ వైద్యులు శివశార్జరెడ్డి, ప్రభుత్వ ఆసుపత్రి, ప్రయోగశాల సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.


కుర్చీలు వితరణ చేస్తున్న ఉపాధ్యాయులు రామాంజనేయులు

## విద్యుత్‌ను పొదుపుగా వాడాలి

**గుత్తి :** నిత్యం అవసరమైన విద్యుత్‌ను ప్రతి ఒక్కరూ పొదుపుగా వినియోగించుకోవాలని ఎపిఎస్‌పిడిసిఎల్ లైన్ ఇన్స్‌పెక్టర్ కె.నాగేంద్రప్రసాద్ సూచించారు. మంగళవారం ఎపిఎస్‌పిడిసిఎల్ డివిజన్ కార్యాలయంలో జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవసరమైతే తప్ప విద్యుత్తును వినియోగించరాదన్నారు. విద్యుత్తును ఆదా చేస్తే భవిష్యత్తు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఎస్‌పిడిసిఎల్ లైన్‌మెన్ కృష్ణ, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నేడు యల్లనూరులో రెవెన్యూ సదస్సు

**యల్లనూరు :** మండల కేంద్రంలోని సచివాలయం-1లో బుధవారం రెవెన్యూ సదస్సు నిర్వహించనున్నట్లు తహశీల్దార్ రాజా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలు, రైతులు అర్జీల రూపంలో తమ సమస్యలను విన్నవించుకోవాలని కోరారు.

## నిమ్మ పంటపై రైతులకు శిక్షణ

ప్రజాశక్తి-యాడికి

మండల పరిధిలోని కోన ఉప్పలపాడు గ్రామంలో నిమ్మ పంటలో మేలైన యాజమాన్య పద్ధతులపై ఉద్యానశాఖ అధికారిణి ఉమాదేవి ఆధ్వర్యంలో మంగళవారం రైతులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా రేకులకుంట వ్యవసాయ క్షేత్రం శాస్త్రవేత్త సుబ్రమణ్యం నిమ్మలో వచ్చే వేరుకుళ్లు, కుంకు, నల్లమంగు, పులుసు పురుగు, శంకు తెగుళ్లు, నివారణపై వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మారెక్క రామలక్ష్మమ్మ, రామాంజనేయులు, ఉద్యానశాఖ అధికారిణి ఉమాదేవి, విహెచ్‌ఎ రవికుమార్, రైతులు పాల్గొన్నారు.

## టిడిపి హయాంలో వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ

### మైనార్టీ యువ నాయకులు బిఎం.నాదల్

ప్రజాశక్తి-రాయదుర్గం



ముస్లిముల ఆస్తుల ను పరిరక్షిస్తూ వక్ఫ్‌బోర్డ్ పరిరక్షణకు సిఎం చంద్రబాబు పని చేస్తున్నారని మైనారిటీ యువ నాయకులు బిఎం.నాదల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వక్ఫ్ చట్టాలను పటిష్టంగా అమలు చేస్తూ గత ప్రభుత్వంలో వక్ఫ్‌బోర్డు సభ్యులను మాత్రమే రద్దు చేస్తూ వక్ఫ్‌బోర్డు ఆస్తులను కాపాడేందుకు జీవో 47 రద్దు చేశారన్నారు. కేవలం నూతన వక్ఫ్‌బోర్డులను నియమిస్తూ ఆస్తులు కాపాడేందుకే ఛైర్మన్ ఎంపిక చేస్తున్నారని, ముస్లిం మైనారిటీల పేదరిక నిర్మూలనకు సిఎం చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వంలో వక్ఫ్‌బోర్డు ఛైర్మన్‌ను నియమించలేదని, వక్ఫ్ చట్టాన్ని దుర్వినియోగిస్తూ రూల్స్ కు పాతర వేస్తూ తమ వారిని నియమించుకున్నారన్నారు. అయితే సిఎం చంద్రబాబు మాత్రం మసీదుల నిర్మాణాలు, మదరసాలకు నిధులు, మౌలానా, ఇమామ్‌లకు వేతనాలు చెల్లించేందుకు, రంజాన్ తోఫా, షాదీమహల్ నిర్మాణం, విదేశీ విద్య వంటి పథకాలతో మైనారిటీ పేదరిక నిర్మూలనకు కృషి చేస్తున్నారన్నారు.

## రైతులకు సకాలంలో విద్యుత్ కనెక్షన్లు ఇవ్వాలి

### ఎపి రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి బిహెచ్.రాయుడు

ప్రజాశక్తి-రాయదుర్గం



రైతులకు అవసరమైన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లతోపాటు విద్యుత్ కనెక్షన్లను ఇవ్వాలని ఎపి రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి బిహెచ్.రాయుడు మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ట్రాన్స్‌ఫార్మర్లు, సామగ్రి, విద్యుత్ కనెక్షన్ కోసం డబ్బులు చెల్లించి ఏళ్ల గడుస్తున్నా మంజూరు చేయడం లేదన్నారు. వాస్తవానికి రైతులు డబ్బులు చెల్లించిన తర్వాత ఎన్ని రోజుల్లోపు ఇస్తారో విద్యుత్ అధికారులు స్పష్టమైన సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాయదుర్గం మండలంలోని కొండాపురం గ్రామానికి చెందిన రైతు తిప్పేస్వామి, కాశీపురం గ్రామానికి చెందిన కుమార్ తమ పొలాలకు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేసుకునేందుకు సంవత్సరం కిందటే డబ్బులను డీడీల రూపంలో చెల్లించారన్నారు. అయితే నేటికీ వారికి కనెక్షన్లు ఇవ్వలేదన్నారు. విద్యుత్ కనెక్షన్ లేకపోవడం వల్ల పొలంలో పంటలు ఎండిపోయే పరిస్థితి వచ్చాయన్నారు. ఇప్పటికైనా జిల్లా విద్యుత్ అధికారులు స్పందించి రైతులకు అవసరమైన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ సామగ్రి, కనెక్షన్లను సకాలంలో ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

## ఇంజినీరింగ్ కార్మికుల విభజన తగదు

### సిఐటియు నాయకులు రామాంజనేయులు

ప్రజాశక్తి-తాడిపత్రి

ఇంజినీరింగ్ కార్మికులను విభజించి పనులు చేయించడం తగదని సిఐటియు నాయకులు రామాంజనేయులు అన్నారు. మంగళవారం పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలో మున్సిపల్ ఇంజినీర్ కార్మికులను విభజించి పనులు చేయించడం వల్ల కార్మికులపై పనిభారం పడుతోందన్నారు. మున్సిపల్ అధికారులు క్యాటగిరి విధానాన్ని కొనసాగించి మాత్రమే అమలు చేయడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు ఇంజినీరింగ్ కార్మికులపై దృష్టి పెట్టి ప్రతి కార్మికుడికీ క్యాటగిరీల వారీగా ఏర్పాటు చేయాలన్నారు. అలాగే సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కార్మికుల పని భారం తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉమా గౌడ్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

## సమస్యలు పరిష్కరించాలని సిఐటియు వినతి

ప్రజాశక్తి-అనంతపురం


జిల్లా సివిల్ సప్లయి గోడౌన్‌లో పని చేస్తున్న సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని సిఐటియు నాయకులు ఆర్‌వి.నాయుడు డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం జిల్లా సివిల్ సప్లయి కార్పొరేషన్ ఆపరేటర్స్, ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో సివిల్ సప్లయి జిల్లా మేనేజర్‌కు మంగళవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా సివిల్ సప్లయి గోడౌన్‌లో కార్పొరేషన్ ఆపరేటర్లు, సెక్యూరిటీ గార్డులు, ఆఫీస్ సబార్డినేట్లు దాదాపు పదేళ్లుగా తక్కువ వేతనంతో పని చేస్తున్నారన్నారు. వారందరిని రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. అలాగే నిత్యావసర సరుకుల ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.26వేల వేతనం ఇవ్వాలని, ఐదేళ్ల పైబడిన వారికి ఇంక్రిమెంట్లు ఇవ్వాలని, ఇఎస్‌ఐ కార్డులు మంజూరు చేయాలని, విశ్రాంతి గదులు ఏర్పాటు చేయాలని, టిఎ, డిఎ ఇవ్వాలని డిమాండ్ చేశారు.


సివిల్ సప్లయి జిల్లా మేనేజర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సిఐటియు నాయకులు

## సాగునీటి సంఘం అధ్యక్షులకు అభినందనలు

ప్రజాశక్తి-బొమ్మనహాళ్

మండలంలోని గోనేహాల్ డిస్ట్రిబ్యూటర్ అధ్యక్షులు కొండాపురం కేశవరెడ్డిని విప్ కాలవ శ్రీనివాసులు మంగళవారం అభినందించారు. ఇందులో భాగంగా కేశవరెడ్డికి బొకే అందజేసి శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వం పదవిని బాధ్యతగా తీసుకోవాలన్నారు. సాగునీటి సంఘాల సభ్యులు నిత్యం రైతులకు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. కొండారెడ్డి మాట్లాడుతూ సాగునీటి సంఘం అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. రైతుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు.


కొండాపురం కేశవరెడ్డిని సత్కరించిన విప్ కాలవ శ్రీనివాసులు

## నరసాపురం వాటర్‌షెడ్ ఛైర్మన్‌గా కృష్ణారెడ్డి

ప్రజాశక్తి-శింగనమల

వెస్ట్ నరసాపురం గ్రామ పంచాయతీ వాటర్‌షెడ్ ఛైర్మన్‌గా కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులుగా ఓబులపతి ఎన్నికయ్యారు. మంగళవారం మండల పరిధిలోని వెస్ట్ నరసాపురంలో వాటర్‌షెడ్ అధికారులు వెంకటరమణ, గంగాధర అధికారుల ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్ష, ఉపాధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం అధ్యక్ష, కార్యదర్శులు అనంతపురంలో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ నివాసానికి చేరుకుని ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన వాటర్‌షెడ్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు రైతులకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి అమ్మలదిన్నె శాలినిదొర, నాయకులు చితంబరి దొర, గురుగుంట్ల నారాయణస్వామి, గుర్రం లక్ష్మీనారాయణ, నల్లయ్య, మాజీ ఎంపిటిసి గురుగుంట ఓబులేష్, వీరనారప్ప, దనాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.


నరసాపురం వాటర్‌షెడ్ ఛైర్మన్ కృష్ణారెడ్డి, టిడిపి నాయకులను అభినందిస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

## బిటిపి కుడి కాలువ పనుల నాణ్యత పరిశీలన

ప్రజాశక్తి-బ్రహ్మసముద్రం

మండల పరిధిలోని భైరవానితిప్ప ప్రాజెక్టు కుడి కాలువ పూడికతీత పనుల నాణ్యతను ఇరిగేషన్ జెఇ అనిల్‌కుమార్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులు నాణ్యతగా చేపట్టారని, అయితే పనుల్లో నాణ్యతను పెంచాలన్నారు. అలాగే పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఇప్పటివరకు 85శాతం మేర బిటిపి కాలువ పూడికతీత చేపట్టారని, తక్కిన పనులను పూర్తి చేయాలని గుత్తేదారుడికి సూచించారు. ఇందుకు గుత్తేదారుడు సుభాన్ స్పందిస్తూ మిగిలిన పనులను వారంలోపు పూర్తి చేస్తామన్నారు. ఈనెల చివరిలో ఆయకట్టు ఛైర్మన్ ఎన్నిక ఉంటుందన్నారు. ఈనెల చివరి కల్లా ఆయకట్టు రైతులకు నీరు అందించే ప్రక్రియను వేగవంతం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌ఛార్జి నాగరాజు, టిడిపి మండల యూత్ లీడర్ తిప్పేస్వామి, రామ్మూర్తి, రైతులు నిమ్మన్న, వన్నూరుస్వామి, చిక్కన్న, హనుమంతరాయుడు, మహేశ్వ మారుతీ, తదితరులు పాల్గొన్నారు.


కాలువ పనులను పరిశీలిస్తున్న క్వాలిటీ కంట్రోల్ జెఇ ఈశ్వరయ్య

## నేరాలు ఘోరాలు

### వ్యక్తి అనుమానాస్పద మృతి


మృతిచెందిన సురేష్

**యల్లనూరు :** మండల కేంద్రానికి చెందిన చిన్న ఓబీగారి సురేష్ (36) మంగళవారం అనుమానాస్పద స్థితిలో మృతిచెందాడు. మండల కేంద్రం సమీపంలోని కొండాపురం మండలం లావనూరు గ్రామానికి అనుకుని ఉన్న వంక వద్ద ఎవరైన పట్టుకున్న కూలీలకు శవాన్ని చూసి పోలీసులకు సమాచారం అందించారు. కొండాపురం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఎక్కడో హత్య చేసి ఇక్కడ పడేశారా.. లేదా ఆత్మహత్య అన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

### హత్యకేసులో ముగ్గురు అరెస్టు

**రాయదుర్గం :** మండలంలోని చదం గ్రామంలో ఈనెల 10న హరిజన గంగాధర్‌పై జరిగిన దాడి కేసులో ముగ్గురు నిందితులు శివ, వంశీ, సూర్యను సోమవారం కర్ణాటక రాష్ట్ర సరిహద్దున గాలి మారెమ్మ ఆలయం వద్ద అరెస్టు చేసినట్లు రాయదుర్గం పోలీస్ ఇన్స్‌పెక్టర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గంగాధర్‌కు ఆతడి దాయాదులకు మధ్య పొలం తగాదా ఉంది. ఈనేపథ్యంలో ఈనెల 10న గంగాధర్, అతని తల్లి పొలంలో మొక్కజొన్న పంటకు ఎరువులు చల్లుతుండగా ముగ్గురూ కలిసి దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. గంగాధర్‌ను రాయదుర్గం ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అనంతరం బళ్లారిలోని విమ్స్ ఆసుపత్రిలో చికిత్స చేయించగా 11వ తేదీ రాత్రి గంగాధర్ మృతి చెందాడు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయగా పోలీసు బృందం జరిపిన దర్యాప్తులో నిందితులను కర్ణాటక సరిహద్దున గాలి మారెమ్మ గుడి వద్ద అరెస్టు చేసి వారి నుండి మోటార్ సైకిల్ ను, దాడికి ఉపయోగించిన కట్టెలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులను కోర్టుకు హాజరుపరచగా 15 రోజులు రిమాండ్‌కు పంపినట్లు వివరించారు.

### తెలంగాణ మద్యం పట్టివేత

**తాడిపత్రి :** తెలంగాణ రాష్ట్రానికి చెందిన మద్యాన్ని పట్టుకుని సీజ్ చేసినట్లు పట్టణ పోలీస్ ఇన్స్‌పెక్టర్ సాయిప్రసాద్ తెలిపారు. పట్టణానికి చెందిన ప్రముఖ హార్డ్‌వేర్ వ్యాపారి ఇంట్లో తెలంగాణకు చెందిన మద్యం బాటిళ్లు కూతురు వివాహ రిసెప్షన్‌కు తీసుకొచ్చినట్లు తెలంగాణకు చెందిన 48 ఫుల్ బాటిళ్ల బ్లాక్‌డాగ్ మద్యాన్ని పట్టుకొనిపోవడంతోపాటు కారును సీజ్ చేసినట్లు తెలిపారు. పట్టుబడిన మద్యం విలువ సుమారు రూ.1.44 ఉంటుందన్నారు.

### లారీ బోల్తా.. ఇద్దరికి గాయాలు

**కళ్యాణదుర్గం రూరల్ :** కళ్యాణదుర్గం నుంచి అనంతపురం వెళ్తున్న లారీ కాలువపల్లి వద్ద మంగళవారం అదుపు తప్పి బోల్తా పడటంతో ఇద్దరు గాయపడ్డారు. గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న ఆత్మకూరు ఎస్‌ఐ లక్ష్మీనరసింహ, పోలీసులు, స్థానికుల సాయంతో క్షతగాత్రులను లారీలో నుంచి తీసి 108 ద్వారా కళ్యాణదుర్గం ఆసుపత్రికి తరలించారు. తర్వాత సిఐ నీలకంఠేశ్వర్ ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## పైప్‌లైన్ లీకేజీకి మరమ్మతులు


పైప్‌లైన్ లీకేజీకి మరమ్మతులను పర్యవేక్షిస్తున్న మున్సిపల్ ఛైర్‌పర్సన్ పొరాళు శిల్ప

**రాయదుర్గం :** పట్టణంలోని బళ్లారి రోడ్డు శాంతినగర్ వద్ద తాగునీటి పైప్‌లైన్‌కు ఏర్పడిన లీకేజీ యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేస్తున్నారు. ఆయా పనులను రాయదుర్గం మున్సిపల్ ఛైర్‌పర్సన్ పొరాళు శిల్ప మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా లీకేజీ త్వరితగతిన మరమ్మతులు చేపట్టి ప్రజలకు తాగునీటి సమస్యలు రాకుండా చూడాలని మున్సిపల్ ఫిట్టర్లు కృష్ణమూర్తి, జగన్నాథ్‌ను ఆదేశించారు.

## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

**పుట్లూరు :** అనారోగ్యంతో బాధపడుతున్న మండలంలోని చెర్లోపల్లి గ్రామానికి చెందిన కొట్టం రామయ్య కుమారుడు కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థికసాయం అందజేశారు. రామయ్య సమస్యను మాజీ సర్పంచి పల్లెని రవీంద్రనాయుడు ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ దృష్టికి తీసుకెళ్లాడు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే అనంతపురంలోని తన కార్యాలయంలో పిలిపించుకుని ఆర్థికసాయం అందజేశారు.

## అలుపెరుగని పోరాటం చేస్తున్న షర్మిల : కాంగ్రెస్

ప్రజాశక్తి-ఉరవకొండ

రాష్ట్రంలో సమస్యలపై కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు అలుపెరుగని పోరాటాలు చేస్తోందని డిసిసి ఉపాధ్యక్షులు బాష్ల ప్రసాద్ కొనియాడారు. షర్మిల జన్మదిన వేడుకలను పురస్కరించుకుని మంగళవారం ఉరవకొండ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కోసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తున్న మహిళా నాయకురాలు షర్మిలమ్మ అని కొనియాడారు. ఆమె ఆదేశాలతో జిల్లావ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి సోమా సీనా, మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అబ్బాస్, నాయకులు కూడాల రమేష్, పాల్తూరు రాముడు, హనుమంతు, కుమారస్వామి, హేమ్లానాయక్, హిదాయతుల్లా, ఓబులేసు, తదితరులు పాల్గొన్నారు.


కేక్ కోస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

## దాసరి తిమ్మరాజుకు నివాళి

ప్రజాశక్తి-ఉరవకొండ

ఇటీవల మృతిచెందిన మాలమహానాడు రాష్ట్ర గౌరవాధ్యక్షులు దాసరి తిమ్మరాజు మృతికి మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి నివాళులర్పించారు. ఇందులో భాగంగా వజ్రకరూరు మండలం చాబాల గ్రామంలోని తిమ్మరాజు స్వగృహంలో కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో సర్పంచ్ జగదీష్, బెస్త కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ రమణ, నాయకులు సిపి.వీరన్న, నారాయణప్ప, సోమశేఖర్‌రెడ్డి, దాసరి పెన్నోబిలం, రామచంద్ర, గోవర్ధన్, చలపతి, జగన్, సూరి, మోహన్, మేక నాగరాజు, పుల్లయ్య, భాస్కర్, కిష్టయ్య, నారాయణస్వామి, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## టిబిసి డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షురాలిగా ప్రమీలమ్మ

ప్రజాశక్తి-పుట్లూరు

తాడిపత్రి బ్రాంచ్ కెనాల్ డిస్ట్రిబ్యూటర్ కమిటీ అధ్యక్షురాలిగా కోమటికుంట్ల గ్రామానికి చెందిన ప్రమీలమ్మ ఎన్నికైంది. మంగళవారం అనంతపురంలోని కార్యాలయంలో తాడిపత్రి బ్రాంచ్ కెనాల్ డిస్ట్రిబ్యూటరీకు అధ్యక్ష, ఉపాధ్యక్షులను ఎన్నుకున్నారు. ఇందులో భాగంగా ప్రమీలమ్మతోపాటు ఉపాధ్యక్షులుగా పి.సత్యనారాయణరెడ్డిని ఎన్నుకున్నారు. అనంతరం అధ్యక్ష, ఉపాధ్యక్షులు అనంతపురంలో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే సాగునీటి సంఘం అధ్యక్షులను అభినందించారు.

**డిస్ట్రిబ్యూటర్ పరిశీలన**

మండల పరిధిలోని ఎ.కొండాపురం వద్ద ఉన్న తాడిపత్రి బ్రాంచ్ కెనాల్ డిస్ట్రిబ్యూటర్ నుంచి పుట్లూరుకు చెరువుకు వెళ్తున్న హెచ్చెల్సీ నీటిని అధ్యక్షులు ప్రమీలమ్మ పరిశీలించారు. వీరివెంట రైతులు కులశేఖర్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


ప్రమీలమ్మను సన్మానిస్తున్న ఎమ్మెల్యే శ్రావణిశ్రీ

IN THE COURT OF THE IIIrd ADDL. JUNIOR CIVIL JUDGE, (Excise Court) ANANTHAPURAMU.
O.S.No: 144/2023

Between:
Uco Bank Rep.by its Branch Manager, Raju Road, Ananthapuramu ...Plaintiff

And

S.Pranai Gandhi and another ...Defendents

**Notice To Defendant No : 1&2**

D1:S.Pranai Gandhi S/o S.Prathap,
D2:S.Prathap,
Both are R/of D.No:1/602-C opp, Electrical Sub-Station, Pamidi, Anantapuramu Dist.

పై కేసులో కేసులో ప్రతివాదులు అయిన మీ వాయిదా నిమిత్తము 20/12/2024వ తేది ఉదయం 10:30 గంటలకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గాని లేక వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ అభ్యంతరములు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)
T.RAJARAM, Advocate,
Ananthapuramu. Cell No.9440286323



మాట్లాడుతున్న గుత్తి కమిషనర్ జబ్బార్‌మియా

## నకారా సేవలు ఎనలేనివి

**గుత్తి :** విశ్రాంత ఉద్యోగుల కోసం డిఎస్ నకారా చేసిన సేవలు ఎనలేనివని మున్సిపల్ కమిషనర్ బి.జబ్బార్‌మియా కొనియాడారు. మంగళవారం పట్టణంలోని పెన్షనర్ల భవనంలో ఎపి రాష్ట్ర పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో జాతీయ పెన్షనర్ల దినోత్సవం నిర్వహించారు. ఇందులో భాగంగా నకారా చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం 70ఏళ్లు పూర్తయిన విశ్రాంత ఉద్యోగులు శాంతకుమారి, దుర్గమ్మలకు నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ పి.రాంబాబు, ఉపఖజానాధికారి డి.సురేష్‌బాబు, ఎపి రాష్ట్ర పెన్షనర్ల సంఘం తాలూకా అధ్యక్షులు కె.అబూబకర్, ఉపాధ్యక్షురాలు స్వర్ణాంబ, అదనపు కార్యదర్శి జేన్నే కుల్లాయిబాబు, కార్యదర్శి కె.రామ్మోహన్, కోశాధికారి ఫక్రుద్దీన్ పాల్గొన్నారు.

**రాయదుర్గం :** పట్టణంలోని రాయల్ పెన్షనర్ భవన్‌లో మంగళవారం పెన్షన్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మందుగా పెన్షనర్ల వ్యవస్థాపకులు నకరా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అసోసియేషన్ అధ్యక్షులు రామన్న నకర జీవిత చరిత్రను వివరించారు. తర్వాత సీనియర్ పెన్షనర్లు వెంకటస్వామి వెంకటరమణప్ప, బసవరాజు, రాజన్న, మునెమ్మ, పెద్ద మునెమ్మ, తదితరులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రప్రసాద్ వన్నూరప్ప తదితరులు పాల్గొన్నారు.

## మహాగణపతి విగ్రహ ప్రతిష్టాపన

**బెలుగుప్ప :** మండల కేంద్రంలోని కొల్లాపురి మహాలక్ష్మి దేవస్థానంలో కేరళ పండితులు బ్రహ్మర్షి సరూన్మోహన్ తంత్రి ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం లక్ష్మీగణపతి హోమం, మహాగణపతి విగ్రహ ప్రతిష్ట వైభవంగా నిర్వహించారు. తర్వాత హోమం, ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు పాల్గొని మొక్కలు తీర్చుకున్నారు.

## అమ్మవారికి ధనుర్మాస పూజలు


**పామిడి :** పట్టణంలోని వాసవీ కన్యాకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో మంగళవారం ధనుర్మస పూజలను ఘనంగా ప్రారంభించారు. ఇందులో భాగంగా వేకువజామునే భక్తులు ఆలయానికి చేరుకుని తిరుప్పావై పాశురాన్ని పాటించారు. తర్వాత భగవద్గీత పారాయణం, స్తోత్ర పారాయణం గావించారు. శ్రీకృష్ణ విశ్వరూప సందర్శన చిత్రపటాన్ని, గోదాదేవి, శ్రీకష్ణుల విగ్రహాలను సుగంధ పుష్పాలతో అలంకరించి అష్టోత్తరపూజలు చేశారు. మహామంగళ హారతి గావించి తీర్థ ప్రసాదాలు అందించారు.

## మరో ఆధార్ కేంద్రం ఏర్పాటుకు వినతి

**నార్పల :** మండల కేంద్రంలో మరో ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయాలని కోరుతూ సిపిఐ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో ఇఒఆర్‌డి శైలజారాణికి వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో సిపిఐ మండల కార్యదర్శి సాకే గంగాధర్, సహాయ కార్యదర్శులు చాపల రామాంజి, రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి పెద్ద పెద్దయ్య, నాయకులు సుధాకర్, నారాయణప్ప, పెద్దన్న, సూరి, తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

**ఉరవకొండ :** మండలంలోని నింబగల్లు గ్రామానికి చెందిన బొల్లినేని బాబుకు రూ.40వేలు, శ్రీరాములకు రూ.25 వేల సిఎం సహాయ నిధి చెక్కులను టిడిపి సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు మంగళవారం తన స్వగృహంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కొంక సిద్ధప్ప, ఆంజనేయులు, సురేష్, తదితరులు పాల్గొన్నారు.


చెక్కులు పంపిణీ చేస్తున్న పయ్యావుల శ్రీనివాసులు

# సచివాలయ సిబ్బందికి ముగిసిన శిక్షణ

**ప్రజాశక్తి-నార్పల**

మండల సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో సచివాలయ సిబ్బందికి రెండు రోజులపాటు నిర్వహించిన శిక్షణ మంగళవారం ముగిసింది. ఈ కార్యక్రమంలో ఇఒఆర్‌డి శైలజారాణి, ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజినీర్ జనార్ధన్, సిహెచ్ఒ బాలాజీరావు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సృణాలిని, వెలుగు ఎపిఎం తిప్పమ్మ శిక్షకులుగా వ్యవహరించారు. ఇందులో భాగంగా మండల ప్రజలకు అవసరమైన మౌలిక అవసరాలు, గ్రామీణ ప్రాంత ప్రజల ఉపాధి అవకాశాలు, పేదరిక నిర్మూలన, బాల్య వివాహాల నిర్మూలన, తదితర వాటిపై శిక్షణ ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఒ గంగావతి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**గుత్తి :** ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఎంపిడిఒ డి.ప్రభాకర్ అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సుస్థిర అభివద్ధి లక్ష్యాలు విజన్ 2047 కార్యక్రమంపై స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో రెండు రోజులపాటు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం మంగళవారం ముగిసింది. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ బాల్య వివాహాలు అరికట్టేందుకు ప్రతిఒక్కరూ ముందుకు రావాలన్నారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఇఒఆర్‌డి శివాజీరెడ్డి, శిక్షకుడు శ్రీధర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

**పుట్లూరు :** మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో మండల సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై నిర్వహిస్తున్న శిక్షణ మంగళవారం ముగిసింది. ఈ సందర్భంగా ప్రజలకు అవసరమైన మౌలిక అవసరాలు, ప్రజల ఉపాధి అవకాశాలు, పేదరిక నిర్మూలన, బాల్య వివాహాల నిర్మూలనపై సచివాలయ ఉద్యోగులకు శిక్షణ ఇచ్చారు. ఈకార్యక్రమంలో వెలుగు ఎపిఎం వెంకటరామిరెడ్డి, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

**యల్లనూరు :** మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో రెండురోజులుగా సచివాలయ సిబ్బందికి నిర్వహిస్తున్న శిక్షణ మంగళవారం ముగిసింది. ఇందులో భాగంగా గ్రామాల్లో మౌలిక వసతులు, ఉపాధి కల్పనపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ వాసుదేవరరెడ్డి, ఇఒఆర్‌డి మనోహర్‌బాబు, ఎఎన్ఎంలు, వెటర్నరీ, వ్యవసాయ, విఆర్ఒ, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

**పామిడి :** మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ తేజోష్ణ ఆధ్వర్యంలో మండల సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై రెండు రోజులుగా నిర్వహిస్తున్న శిక్షణ మంగళవారం ముగిసింది. ఈ ఇఒఆర్‌డి కృష్ణకుమార్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నారాయణమ్మ, వెల్ఫేర్ అసిస్టెంట్లు, ఎఎన్ఎంలు, మహిళా పోలీసులు, అగ్రికల్చరల్ అధికారులు, సర్వేయర్లు, పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న నార్పల ఎంపిడిఒ గంగావతి

# భూ సమస్యల పరిష్కారానికే సదస్సులు

## రెవెన్యూ సదస్సుల్లో అధికారులు



మాట్లాడుతున్న శింగనమల తహశీల్దార్ సాకే.బ్రహ్మయ్య

**ప్రజాశక్తి-శింగనమల**

గ్రామాల్లోని భూ సమస్యలను తెలుసుకుని పరిష్కరించడమే ధ్యేయంగా ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తోందని తహశీల్దార్ సాకే బ్రహ్మయ్య, ప్రత్యేకాధికారి జాహిర్ అస్లాం తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని కల్లుమడిలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజలకు భూ సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ నిర్మలాకుమారి, రీసర్వే డిప్యూటీ తహశీల్దార్ పునీత్‌కుమార్, మండల సర్వేయర్ స్టీఫెన్ వరకుమార్, జిల్లా టిడిపి అధికార ప్రతినిధి డేగల కృష్ణమూర్తి, ఎంపిటిసి నల్లప్ప, ఓబిరెడ్డి, ప్రజలు పాల్గొన్నారు.

**బెళుగుప్ప :** రైతుల భూ సమస్యలు పరిష్కరించడమే తమ లక్ష్యమని కళ్యాణదుర్గం రెవెన్యూ డివిజన్ అధికారి వసంతబాబు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని దుద్దేకుంట గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సి.షర్మిల, సర్పంచి రత్నమ్మ, మాజీ వైస్ఎంపిపి గుడిపూటి తిమ్మప్ప, రెవెన్యూ అధికారులు చంద్రశేఖర్, సర్వేయర్ నీలకంఠ, సచివాలయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**పుట్లూరు :** మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులకు ఏడు అర్జీలు వచ్చినట్లు తహశీల్దార్ శేషారెడ్డి తెలిపారు. వీటిలో కొన్నింటిని అక్కడికక్కడే పరిష్కరించగా, మరికొన్ని సమస్యలను త్వరలో పరిష్కరించనున్నట్లు తహశీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ఆంజనేయులు, మండల సర్వేయర్ శాంతి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

**యాడికి :** మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయ ఆవరణలో మంగళవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ ప్రతాపరెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లోని భూ సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం సదస్సులు నిర్వహిస్తోందన్నారు. కావున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలపై 68 అర్జీలు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాసులు, ఆర్ఐ కిష్టప్ప, దేవాదాయ శాఖ దుర్గాప్రసాద్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు ప్రీ క్రిస్మస్ వేడుకలు

**ప్రజాశక్తి-అనంతపురం**

అనంతపురం జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం 10 గంటలకు అనంత రూరల్ మండలం రాచానపల్లి పంచాయతీలోని యేసు కృపా మందిరం వద్ద ప్రీ క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తున్నట్లు జిల్లా పాస్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రెడ్డివారి నెహెమ్యా నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమానికి అనంతపురం అర్బన్, రాప్తాడు, శింగనమల, తాడిపత్రి, కళ్యాణ్ దుర్గం, రాయదుర్గం, ఉరవకొండ, గుంతకల్లు, నుంచి పాస్టర్లు కుటుంబాలతో సహా పాల్గొంటారన్నారు. 500 మంది పేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు, వస్త్రాలను పంపిణీ చేయనున్నట్లు చెప్పారు.

## ఇవిఎం గోడౌన్లు తనిఖీ

**ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్**

నగరంలోని పాత ఆర్డీఓ కార్యాలయం కాంపౌండ్ పక్కన ఉన్న ఇవిఎం గోడౌన్లను కలెక్టర్ వినోద్‌కుమార్. మంగళవారం తనిఖీ చేశారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎంలను భద్రపరిచిన గోడౌన్లను కలెక్టర్ తనిఖీ చేశారు. ఇందులో భాగంగా ఇవిఎం గోడౌన్‌లో అంతర్భాగాలను పరిశీలించారు. అందరి సమక్షంలో ఆయా ఈవీఎం గోదాము లోపల భద్రపరిచిన ఈవీఎం యంత్రాలు, భద్రతా చర్యలను జిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మలోల, తహసిల్దార్ హరికుమార్, కలెక్టరేట్ కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ యుగేశ్వరి దేవి, ఎన్నికల విభాగం డిప్యూటీ తహసిల్దార్ కనకరాజ్, డిప్యూటీ తహసిల్దార్ దివాకర్ రావు, బిజెపి ప్రతినిధి ఈశ్వర్ ప్రసాద్, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి మసూద్ వలీ, వైఎస్సార్సిపి ప్రతినిధి శ్రీనివాసులు, బీఎస్పీ అంజయ్య, టిడిపి ప్రతినిధి నారాయణస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ 'సూపర్ చెక్'

**ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్**

నగరంలోని 6వ రోడ్డు, ఆర్కే నగర్, ఎంజి కాలనీల్లో కలెక్టర్ వినోద్‌కుమార్ ఎన్నికల క్లయిమ్స్‌పై మంగళవారం సూపర్ చెక్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఫారం 6, 7, 8 క్లయిమ్స్‌కు సంబంధించి డిస్పోజ్ అయిన క్లయిమ్స్ లను జిల్లా కలెక్టర్ స్వయంగా సూపర్ చెక్ చేశారు. ఆయా క్లయిమ్స్ కింద అర్జీ పెట్టుకున్న వారి ఇంటి వద్దకు వెళ్లి బిఎల్‌ఓలు ఇంటి వద్దకు వచ్చారా, మీకు ఓటు ఎక్కడ కావాలని అడిగారు, తదితర వివరాలు ఆరా తీశారు.

# 30లోపు రబీ బీమా చెల్లించాలి

## జిల్లా వ్యవసాయ అధికారిణి యు.ఉమామహేశ్వరమ్మ

**ప్రజాశక్తి -అనంతపురం**

రబీ పంటల బీమాను ఈ నెల 30వ తేదీ లోపు రైతులు చెల్లించాలని జిల్లా వ్యవసాయ అధికారిణి యు.ఉమామహేశ్వరమ్మ తెలిపారు. మంగళవారం నాడు కురుగుంట, చిన్నంపల్లి గ్రామాల పరిధిలోని రైతు సేవ కేంద్రంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆమెతో పాటు సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం.రవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొలం పిలుస్తోంది కార్యక్రమం ద్వారా ఖరీఫ్ కంది పంటలకు ఆశించిన తెగుళ్లను గుర్తించి వాటికి నివారణ కోసం రైతులకు సలహాలు ఇస్తున్నట్లు చెప్పారు. రబీ పంటకు సంబంధించి ఈ నెల 30వ తేదీ లోపు ప్రీమియం చెల్లించాల్సి ఉందన్నారు. మొదట రబీ పంట నమోదు చేసుకుని ప్రీమియం చెల్లించుకోవాల్సి ఉంటుందన్నారు. ఖరీఫ్ కంది పంటలో ఎక్కువగా మారక మచ్చల పురుగు ఉందన్నారు. దీని నివారణ కోసం ఇమామేక్టిన్ బెంజాయేట్ 0.5 గ్రాములు ఒక లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలన్నారు.

మొగ్గ దశలో దీని నివారణ కోసం ఒక లీటర్ 10,000 పిపిఎం వేపనూనెను 200 ఎంఎల్ తీసుకుని ఒక ఎకరాకు తగు నీటిని కలిపి పిచికారీ చేస్తే రెక్కల పురుగుల గుడ్లను చిన్న వయసు పురుగులను నివారించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన విస్తరణాధికారి ఎం.రామాంజినేయులు, చిన్నంపల్లి సర్పంచి శివశంకర్ వ్యవసాయ విస్తరణాధికారి బి..మురళీకృష్ణ, ఆత్మ ఎటిఎం అనురాధ, రైతు సేవా కేంద్రం సహాయకులు సంధ్య, నిర్మల, అనుపమ పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎడిఎ రవి